
# శా(ప)కుంతలమ్!

-అర్చనా చౌహాన్

నా కో సమస్యుంది! ఎవరికీ అర్థంకాని వింతైన సమస్య. నా సమస్య జుట్టుకి సంబంధించింది!



జుట్టుమీద ఓ, లక్షాతొంభై సమస్యలు విన్నా మంటారా? అయ్యో! ఎందుకు వినుండరు? నే కాదన్నానా?

జుట్టు రాలిపోతుందని కొందరూ, చిట్లిపోతుందని కొందరూ, నెరిసి పోతుందని కొందరూ, అసలు జుట్టే లేదని ఇంకొందరూ బాధపడిపోతుంటారు.

కాని నాది కొంచెం డి....ఫరెంట్ బాధ. నాకు జుట్టుందని బాధనాది. అంతా ఇంతా కాదు, బారెడు బాధ, అదే నా బారెడు జడే నా బాధ!

ఏ దుర్ముహూర్తాన మా అమ్మ నాకు 'శకుంతల' అని పేరు పెట్టిందోగాని నేను సార్థక నామధేయు రాలినయ్యాను.

నా జుట్టు మోకాళ్ళు దాటుతుంది. పొడవుకు తగ్గ లావుతో వీపు మీద జర్రిపోతులా అసహ్యంగా వేలాడ్తూం టుంది నా జడ. బరువును భరించలేక కాబోలు నేను ఆటోమేటిగ్గా, నాకు తెలీకుండానే తల కొంచెం పైకెత్తి నడుస్తూంటాను.

అప్పుడెప్పుడో కాలేజీకి వెళ్తూంటే ఇద్దరు ఆకతాయి వెధవలు నా వెనుక జేరి "ఎన్ని మీటర్ల పొడవో? ఎన్ని కిలోల బరువో?" అని అల్లరి పెట్టినట్టు గుర్తు!

జుట్టు లేకపోవడం సమస్యే కాని జుట్టు విపరీతంగా ఉండడం కూడా సమస్యే! అతివృష్టి, అనావృష్టి ఎందులోనూ పనికిరాదు మరి!

ఎటెళ్ళినా అర్థమైనవాళ్ళంతా వచ్చి నన్ను పట్టు కుని "ఏ సోపు వాడతావు? ఏం నూనె పెడతావని" ఒహటే గోల!

తెలీనోళ్ళు కూడా "జుట్టుకు మీరు తీసుకునే స్పెషల్ కేర్ ఏంటీ" అని నిలదీస్తారు.

నేను ఏ కేరూ తీసుకోను మొర్రో! అన్నా విన్పించు కోకుండా "అమ్మో, అబద్ధాల పుట్టా!" అని లుక్ ఒకటి విసుర్తారు. చెప్పొద్దూ! అలాంటి సందర్భాల్లో నాకు ఏదో అపరాధం చేసిన గిల్టీ ఫీలింగ్ వస్తుంది.

ఓనాడిలాగే ఒకావిడ జుట్టు గురించి నన్ను విసిగిస్తోంటే ఒళ్ళు మండి "రిన్ను వాడతాను" అని చెప్పేశాను.

ఇహ చూస్కోండి. ఆవిడ నిజంగానే తలకి రిన్ను సోపు వాడేసి ఉన్న జుట్టును కూడా ఊడగొట్టుకుని వచ్చి నన్ను ఓ దులుపు దులిపేసింది.

ఆ చీవాట్లింకా నా చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయి.

సరే! ఇలాంటివి పక్కన పెడ్తే ఇంకా చాలా ఉన్నాయి.

ఫర్ ఎగ్జాంపుల్ నేను బైటికి వెళ్ళాలనుకోండి ఆ రెడీ అయ్యే టైంలో ముప్పావు వంతు నా జడకే కేటాయించాలి.

జుట్టంతా దువ్వి, చిక్కులు తీసి (నెప్పి భరిస్తూ), జడ వేసుకునేసరికి నా తల ప్రాణం జడ చివరికి సారీ తోకకి వెళ్ళిపోతుంది.

ఇక తలస్నానం చెయ్యాలంటే ఓ పంచవర్ష ప్రణాళికలాంటిది వేసుకోవాలి.

తలకి మెంతులు పట్టించి, కుంకుడు కాయలు దంచి, పులుసుతీసి, సగం కంట్లో సగం తల్లో పోసుకుని తలస్నానం చేసేసరికి తాతలు దిగొస్తారు.

తలస్నానం చేయడం ఒకవంతైతే తలారబెట్టడం ఇంకో వంతు, ఇన్ని బాధలెందుకు? ఏ షాంపూనో వాడితే సరిపోతుందిగా అంటే మా అమ్మ వినదు.

మా అమ్మకి మిగతా విషయాల్లో ఏమోగానీ జుట్టు విషయంలో మాత్రం పరమ చాదస్తం ఉండి ఏడ్చింది.

జుట్టు కట్ చెయ్యొద్దు. జుట్టుకి షాంపూ వాడొద్దు. అని ఆంక్షలు విధించింది. అదేమంటే అందమైన పొడవాటి జుట్టు దేవుడిచ్చిన వరమట. దాన్ని కట్ చెయ్యడం నేరమట! షాంపూ వాడితే జుట్టు రాలిపోతుందట!

మా ఫ్రెండ్సంతా ఏ బాబ్డ్ హేయిరో, పోనీటెయిలో

చేస్కుని స్టయిల్‌గా తిరుగుతారు.

చిన్న జుట్టు, చింతలేని జుట్టు!

తలంటడం, దువ్వడం ఎంతీజీనో! పైగా రోజుకొక రీతిలో దువ్వుకోవచ్చు. వివిధ హెయిర్ స్టయిల్స్ మార్చొచ్చు!

పెద్ద జుట్టలా కాదుగా! వెధవది రోజూ ఒకే స్టయిల్‌లో అమ్మమ్మలా ఓ జడేస్కుని తిరగాలి.

పోనీ కాలేజీకి అందంగా తలంటుకుని వాలుజడ వేస్కుని వెళ్ళడాన్కి వీల్లేదు.

తలంటుకునే కార్యక్రమం సెలవురోజు పెట్టుకోవాలాయె!

ఎగ్జామ్స్ వచ్చాయంటే నాకు దిగులు మొదలౌతుంది. ఎంధుకంటే పరీక్షలపుడు చదువులో పడి జడేస్కునే టైం ఉండదు.

ఇక నా జుట్టు చిక్కులుపడి, అస్తవ్యస్తమై అవస్థ పెడ్తుంది. చదువుకోసం జుట్టునూ, జుట్టుకోసం చదువునూ నిర్లక్ష్యం చెయ్యలేక నేను చచ్చిపోతూంటే పులిమీద పుట్రలా నా ఫ్రెండ్సేమో ఆహా నీ జుట్టు, ఓహో నీ జుట్టు అని తెగ ఇదయి పోతుంటారు.



ఈ బాధలన్నీ పడ్లేక ఒక శుభముహూర్తాన జుట్టు కట్ చేద్దామని ప్లాన్ వేశాను. సమయానికి అక్కుపక్షిలా మా అన్న దాపురించి అమ్మని పిలవడం. అమ్మ నన్ను ముక్కు చీవాట్లు పెట్టడం జరిగింది.

ఆ తర్వాత నేను మళ్ళీ కత్తెర జోలికిపోలేదు. నిజం చెప్పాలంటే అమ్మ మనసు నొప్పించడం నాకిష్టం లేదు. అందుకే ఈ జుట్టు బాధలు పడ్తూనే ఉన్నాను.

ఉదాహరణకి... ప్రస్తుతం నేను పావుగంట నుండి ఈ ఎండలో పడిగాపులు పడ్తోన్నాను.

ఏదీ జుట్టారి చావదే! కీచుమని గట్టిగా శబ్దం విన్పించింది. తిరిగి చూశాను.

ఎదురుగా ఉన్న పచ్చ బిల్డింగ్ గేటు ముందర ఒక కారాగి ఉంది. ఎవరయ్యుంటారబ్బా?

నాకు క్యూరియాసిటీ కలిగింది. ఎందుకంటే ఆ పచ్చ బిల్డింగ్ వాళ్ళు అమెరికా వెళ్ళి ఏడేళ్ళవుతోంది. తిరిగొచ్చారా? నా గుండె కొట్టుకుంది. బాల్కనీ గోడమీంచి మరింతగా వంగి చూశాను.

డ్రైవింగ్ సీట్లోంచి పొడుగ్గా, ఠీవిగా ఉన్న ఒక అజానుబాహువు దిగాడు. వంగి కారు టైరుని చెక్ చేస్తోన్నాడు.

"ఓ! కారు పాడయిందా?" నేను రిలాక్సయ్యాను.

ఉన్నట్లుండి అతను తలెత్తాడు. సూటిగా నాకేసి చూస్తోన్నాడు.

ఆ చూపు బాణంలా వాడిగా వచ్చి నా మనసును తాకింది. అతనలా డైరెక్ట్‌గా రెప్పేయకుండా చూస్తోంటే నేను కలవరపడి వెనక్కి తిరిగి ఇంట్లోకి వచ్చేశాను. నా గుండె దడదడా కొట్టుకుంటోందింకా.

"ఇడియట్! అంతలా చూడ్డమేంటి?" అద్దంలో నా ప్రతిబింబాన్ని ప్రశ్నించుకున్నాను.

పరధ్యానంగా దువ్వెనతీసి దువ్వుతున్నాను. అతని మొహం పరిచయమున్నట్లుగా తోస్తోంది. సడెన్‌గా నాకు తట్టింది.

"రిషి కాదు కదా?"

నేను మెరుపులా మళ్ళీ బాల్కనీలోకి వచ్చి చూశాను. కాని అక్కడ కారూ లేదు. అతనూ లేడు.

"ఛ! రిషి కాడు. అతనెక్కడో అమెరికాలో ఉండుంటాడు. నేను రిషిని ఎప్పుడు మర్చిపోతానో కదా!" నన్ను నేను తిట్టుకున్నాను.

ఆ రాత్రి భోజనాలపుడు అన్నయ్య బాంబు విసిరాడు. "అమ్మా! రిషివాళ్ళు తిరిగొచ్చారు తెల్సా?" అని.

ఆ మాట వింటంతోటే అమ్మ ముఖం విప్పారింది. నాకు పాలమారింది.

"నిజంగా? నాకు తెలీలేదేంటి? ఎప్పుడొచ్చారు? రిషి ఎలా ఉన్నాడు; వాళ్ళమ్మ ఎలా ఉంది?" అని అమ్మ అన్నయ్యతో యక్ష ప్రశ్నలేస్తోంది. అన్నయ్యేదో చెప్తున్నాడు.

నాకేమి విన్పించట్లేదు.

"రిషీ వాళ్ళు తిరిగొచ్చేశారా?" హఠాత్తుగా నా ఆకలి చచ్చిపోయింది.

నేను అర్ధాంతరంగా కంచం ఎత్తి వేయడం అమ్మవాళ్ళు గమనించలేదు. వదినడిగితే తల్నొప్పి అన్జెప్పేసి గదిలోకి వచ్చేశాను.

బాల్కనీలో నుంచుంటే ఎదురింట్లో లైట్లు వెలుగుతూ కన్పించాయి. ఇల్లంతా సందడిగా ఉంది. చుట్టాలంతా చూడ్డానికి వచ్చారు కాబోలు. బయట కార్లు పార్క్ చేసున్నాయి..

నేను ప్రొద్దున చూసిన మారుతీ థౌజండ్ కూడా ఉంది. నేను రిషినే చూశాను. సందేహం లేదు.

రిషికుమార్!

నేను మొట్టమొదట అతణ్ణి చూసినపుడు నాకు పన్నెండేళ్ళు. చిన్నప్పట్నించీ నాకా పచ్చబిల్డింగ్ ఓ ప్యాలెస్‌లా తోచేది. ఆ ప్యాలెస్‌లోకి అచ్చు ఒక రాజకుమారుడిలా దిగాడు రిషికుమార్.

వాళ్ళ నాన్న అమెరికాలో హార్ట్ స్పెషలిస్ట్. రిషి చదువు పూర్తి చేసేందుకు వాళ్ళమ్మతో పాటు ఉన్నాడు. అ సంవత్సరమే ఇంజినీరింగ్‌లో జాయిన్ అయిన రఘు అన్నయ్య క్లాస్‌మేట్ అవడంతో మా ఇంట్లో రిషికి చను బాగానే ఉండేది.

అప్పట్లో నేను బొద్దుగా, రెండు పొట్టి జడలు వేస్కు ఉండేదాన్ని, సెవెంత్ దాటి ఎయిత్‌లోక, పన్నెండుదా టీన్స్‌లోకి అడుగిడ్తోన్న సమయం.

రిషి నాకు చాలా ప్రత్యేకంగా అన్పించాడు. నాకేం కాలనీలో అంతా అతనో సంచలనం అయికూర్చున్నా

అతని అందం, తెలివి, చురుకుదనం అన్ని మించి అతని డబ్బు అతన్నో హీరోలా చేశాయి. నేనత హీరో వర్షిప్ చేయడం మొదలెట్టాను.

ఆ హీరో వర్షిప్ మరో రెండేళ్ళు గడిచే సరికి ప్రేమ మారింది. ఎట్లీస్ట్ నేనైతే అది ప్రేమ అనుకున్నాను. అ మాత్రం నన్ను చిన్నపిల్లలా ట్రీట్ చేసేవాడు.

అన్నయ్యా, అతనూ కల్సి నన్ను బాగా టీజ్ వారు. రిషికీ, నాకూ ఆరేళ్ళు మాత్రమే తేడా. అం అతను నన్నో పసిపాపలా చూడ్డం నాకేం నచ్చలేదు

నే టెన్త్‌లోకి వచ్చే సరికి అతను ఇంజినీరింగ్ చేస్కుని అమెరికా వెళ్ళిపోయాడు.

అతనలా వెళ్ళిపోడం నన్ను చాలా హర్ట్ చేసింది. ఇన్‌ఫాట్యుయేషన్ కావచ్చు! కాని నాకిప్పటికీ, ఏడేళ్ళ తర్వాత కూడా అతని ప్రతి విషయమూ గుర్తు


అతని మాట తీరూ, అతని కంటి మెరుపూ, నవ్వు, ఆఖరికి అతను బైక్‌ని కిక్ కొట్టే విధానం, అత కలర్స్ అన్నీ గుర్తున్నాయి.

ఆ ఇన్‌ఫాట్యు యేషన్నించి బయట పడ్డానికి ప్రయత్నించాను. ప్రయత్నిస్తున్నాను.

ఈ ఏడేళ్ళలో నాకు తారసపడిన ప్రతీ గైలోనూ రిషిని వెతికి దొరక్క విసిగిపోయాను. వచ్చిన ఒకటీ అరా సంబంధాల్లో ఏ సంబంధమూ లెవెల్‌కి తూగలేకపోయింది.

నా మనసు నాకు తెలీకుండానే ఈ కంపే చేస్తోంది. అందుకే నాకెప్పట్నుండో ఒక కోరిక. రిషిని చూడాలనీ! అతణ్ణి మళ్ళీ చూసి నేను అర్థం కాని వయ అర్థం చేస్కున్నదంతా భ్రమనీ తెల్సి నా... ఈ ఒబ్

# పరిచయం



అర్చనా చౌహాన్

| | |
|---|---|
| పేరు | : అర్చనా చౌహాన్ |
| పుట్టిన తేది | : 28-05-1974 |
| చదువు | : బి.ఏ. |
| హాబీస్ | : ఏది అందితే అది చదవడం, టీ.వి. చూడటం మ్యూజిక్ వినడం |
| అడ్రస్ | : అర్చనా చౌహాన్<br>కేరాఫ్:డా.పుష్ప, మెటర్నిటీ నర్సింగ్ హోం<br>ఇ.నం.16-2-145/ఏ/9<br>జడ్జెస్ కాలనీ, మలక్‌పేట్,<br>హైదరాబాద్ - 500 036. |

నించి బైటపడొచ్చనీ!

నా ఈ కోరిక తీరబోతుందనే నా హృదయం ఇంతగా కొట్టుకుంటుందనీ మనసుకు నచ్చచెప్పూ పడుకున్నాను. నోట్: పడుకున్నాను. నిద్రపోలేదు.

తెల్లవారి లేచింది మొదలు కాలుగాలిన పిల్లిలా పచార్లు మొదలెట్టాను. నా రెస్ట్‌లెస్‌నెస్‌ని ఎలా అదుపు చేయాలో అర్థం కావట్లేదు. అంతలో ఫోన్ మోగింది.

రిసీవర్ తీస్తే అవతల నా బెస్ట్‌ఫ్రెండ్ సౌమ్య. తన పెళ్ళికి షాపింగ్ చేయాలిట. రమ్మంది. సంతోషంగా ఒప్పుకున్నాను.

ఈ విధంగానైనా రిషిని గుర్చి ఆలోచనలు రాకుండా ఉంటాయని రోజంతా సౌమ్య వెంటే తిరిగాను. అర్థమైన షాపింగంతా చేసి చివరికి ఒక రెస్టారెంట్‌లో కూర్చుని రిలాక్సవుతున్నాం.

"నీ పెళ్ళెప్పుడే?" సౌమ్య కాఫీ సిప్ చేస్తూ అడిగింది. దాని పెళ్ళింకో ఇరవై రోజుల్లో ఉంది.

"తొందర్లోనే" చెప్పాను.

"ఏంటి చూసేసారా?" గభాల్న అడిగింది.

"ఉహుఁ! కానీసారి ఏ సంబంధమొచ్చినా చేస్కుంటాను."

"ఎందుకో అంత తొంధర?" సౌమ్య నవ్వుతోంది.

"జుట్టు కట్‌చేయడానికి." సీరియస్‌గా చెప్పాను.

"ఏంటీ?" సౌమ్యకేమీ అర్థంకాలేదు.

"పెళ్ళి చేస్కున్నాక జుట్టు కట్ చేస్కొమ్మని అమ్మ పర్మిషన్. అందుకే నేను వెయిటింగ్ టు మ్యారీ." నేను చెప్పడం పూర్తి కానేలేదు సౌమ్య ఫక్కుమంది.

"ఆహా! ఎంత గొప్ప కారణమే తల్లీ" అంది.

ఆ లైట్ మూడ్లోనే ఇంటికి చేరాను. తలుపు తోస్కుని లోపలికి అడుగుపెట్టి షాక్ తిన్నాను.

ఎదురుగా కుర్చీలో ఏదో మాగ్‌జైన్ తిరగేస్తూ రిషీ! నాకు చప్పున ఏమనాలో తోచలేదు. అతనూ తలెత్తాడు గాని ఏమన్లేదు. బ్లాంక్‌గా చూస్తోన్నాడు.

ఇంతలో లోపల్నించి అన్నయ్య వచ్చాడు.

"ఏం శకున్! రిషికి హాయ్ చెప్పావా?" అన్నాడు.

నేనేదో అనేలోపే రిషీ ఆశ్చర్యంగా లేచి నిల బడ్డాను.

"మైగాడ్ శకున్!" అంటూ నోరు తెరిచాడు.

"రఘూ ఈమె శకుంతలా?" అని షాకవుతున్నాడు.

"హలో రిషీ!" మెల్లిగా అన్నాను.

అతను డేజ్డ్ లుక్కొకటిచ్చి "హలో!" అన్నాడు.

★ ★ ★

వారం రోజులు గడిచాయి.

నేను ప్రస్తుతం మిసెస్ శకుంతలా రిషికుమార్‌ని! అంతా కలలోలా జరిగింది. ఆ రోజు రిషి మా ఇంటినించి వెళ్ళిన మర్నాడే వాళ్ళమ్మా వాళ్ళు వచ్చి సంబంధం ఖాయం చేశారు.

రిషీకి గత మూడేళ్ళుగా సంబంధాలు చూస్తోన్నా అతనికెవరూ నచ్చట్లేదట. నేను మహా నచ్చానట. వాళ్ళు ఇండియాకి వచ్చింది అతనికి పిల్లని చూద్దా మనిట.

ఇంకేముంది వెదకబోయిన తీగె కాలికి తగిలిందని హడావిడిగా పెళ్ళి అయిందన్పించారు. రిషీ మనసు మార్చుకుంటే కష్టమనుకున్నారేమో!

ఏనీ వే! నా కల మాత్రం నిజమైంది. కాని నా ఇంకో కల నిజమవాల్సి ఉంది.

ప్రొద్దున్నించీ రిషి కోసం ఎదుర్చూస్తున్నాను. అక్కడికీ చెప్పాను. నేను బ్యూటీ పార్లర్‌కి వెళ్ళాలని. సాయంత్రం అవుతుండగా వచ్చాడు. వచ్చి షర్ట్ విప్పుతూంటే గుర్తు చేశాను.

"ఓ! సారీ మర్చిపోయాను. పద వెళ్దాం" షర్ట్ తిరిగి వేస్కుంటూ అన్నాడు.

నేను చెప్పులు వేస్కుని చీర సరిచేస్కుంటున్నాను.

"ఇంతకీ బ్యూటీ పార్లర్‌కెందుకో?" అడిగాడు బటన్స్ పెట్టుకుంటూ.

"హెయిర్ కట్‌కి" అన్నాను.

"ఓ! హెయిర్ కట్‌కీ... ఏవిటీ?" బటన్స్ పెట్టున్న చేతులాగిపోయాయి. అతను దాదాపు అరిచేశాడు" "ఎవరికీ హెయిర్ కట్?" అంటూ.

"నాకే!" అన్నాను. అతను నన్ను చిత్రంగా చూస్తోన్నాడు.

"నీకేమైనా పిచ్చా?" అంటోన్నాడు కోపంగా.

నాకర్థం కాలేదు. మనసెందుకో కీడు శంకించింది.

"నాకు పెద్ద జుట్టమ్మాయిలంటే చాలా ఇష్టం. అలాంటి వాళ్ళు అమెరికాలో దొరక్క కదా ఇక్కడికొచ్చి నిన్ను చేస్కున్నాను. నీకు బుద్ధుందా అసలు? జుట్టు కట్ చేశావా విడాకులిచ్చేస్తాను జాగ్రత్త" అనేశాడు. నాకు మెల్లిగా అతనన్నది అర్థమైంది.

"కాని రిషీ జుట్టెంతకాలముంటుంది? ఇవాళో రేపో ఊడిపోతుంది కదా. అపుడు?" నచ్చచెప్ప బోయాను. నాకు ఏడుపు ఒక్కటే తక్కువలా ఉంది.


రిషి ఓసారి తల విదిలించి, గట్టిగా ఊపిరి పీల్చుకుని రిలాక్స్ అయ్యాడు.

"నాకు అందమైన అమ్మాయిలు చాలామంది తారసపడ్డారు. కాని వాళ్ళలో నాకు కావల్సిన లక్షణాలన్నీ ఉన్నా జుట్టొక్కటే తక్కువైంది. ఆ పోనిటేల్స్, బాబ్డ్ హెయిర్ చూసి చూసి మొహం మొత్తింది నాకు. మన ఆంధ్రా అమ్మాయిలయితే చక్కగా పొడుగు జడలతో ఉంటారని తిరిగొచ్చాను. వచ్చీ రాగానే బాల్కనీలో నువ్వు కన్పించావు. నేను నిన్నసలు గుర్తుపట్టలేదు తెల్సా? తర్వాత నువ్వు శకుంతలవని తెల్సి ఆశ్చర్యపోయాను. అఫ్‌కోర్స్! నువ్వు చిన్నప్పట్నించీ తెల్సు కాబట్టి నీ నేచర్ ఎలాంటిదో అందరికీ తెల్సు. బుద్ధిమంతురాలివి, సుగుణాలరాశివని అమ్మ ఒకటే పొగడ్త. కానీ నీమెయిన్ ఎసెట్ నీ జుట్టు. ఊడిపోతుందంటావా! అది వేరే విషయం! కానింత అందమైన జుట్టున్నపుడు తెల్సి తెల్సీ దాన్ని కట్ చేయడం మాత్రం నేరం." నా జుట్టును సవరిస్తూ అందులో మొహం దాచుకుంటూ చెప్తున్నాడు రిషి.

అతన్లో మా అమ్మ కన్పించింది నాకు.

అదే చాదస్తం! నాకు ఫ్రస్ట్రేషన్‌తో జుట్టు పీక్కోవాలన్పించింది. కనీసం ఈ విధంగానైనా ఊడుతుందేమో?!


-అర్చనా చౌహాన్
కేరాఫ్: డా.కె.పుష్ప
ఇ.నం. 16-2-145/ఏ/9
జడ్జెస్ కాలనీ, మలక్‌పేట్,
హైదరాబాద్ - 500 036.


.రాజేశ్వర్, పొన్కల్ (పోస్ట్), వయా:మామ్డా, ఆదిలాబాద్-జిల్లా.